ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.13.02.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండు రోజుల అమెరికా పర్యటన కై ఈరోజు తెల్లవారుజామున వాషింగ్టన్ డీసీ చేరుకున్నారు.
2. లోక్ సభ మొదటి విడత బడ్జెట్ సమావేశాలు ఈరోజుతో ముగిశాయి. అనంతరం సభ మార్చి 10కి వాయిదా పడింది.
3. రాబోయే రోజుల్లో వివిధ జాతీయ పెన్షన్ పథకాలను ఒకే చత్రం కిందకు తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది.
4. ఈరోజు అంతర్జాతీయ రేడియో దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

## PM MODI MEETS U.S. DNI TULSI GABBARD

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల అమెరికా పర్యటన కై ఈరోజు తెల్లవారుజామున వాషింగ్టన్ డీసీ చేరుకున్నారు. అమెరికాలో భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా , తదితర అధికారులు విమానాశ్రయంలో ప్రధాన మంత్రికి స్వాగతం పలికారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండవసారి పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అమెరికాను సందర్శించిన తొలి కొద్దిమంది ప్రపంచ నాయకులలో ఒకరైన నరేంద్రమోదీకి స్వాగ తం పలకడానికి ప్రవాస భారతీయులు బ్లెయిర్ హౌస్ వద్దకు చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి , భారత్-అమెరికా సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మించడానికి తాను ఎదురుచూస్తున్నానని నరేంద్రమోదీ అన్నారు. రెండు దేశాలు తమ ప్రజల ప్రయోజనం కోసం , మన భూగోళం మెరుగైన భవిష్యత్తు కోసం సన్నిహితంగా పనిచేస్తాయని నరేంద్రమోదీ అన్నారు. అమెరికా జాతీయ నిఘా డైరెక్టర్ తులసి గబ్బార్డ్

ఈరోజు వాషింగ్టన్ డీసీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలుసుకున్నారు.

NSD

**OM BIRLA:**

లోక్ సభ మొదటి విడత బడ్జెట్ సమావేశాలు ఈరోజుతో ముగిశాయి. అనంతరం సభ మార్చి 10కి వాయిదా పడింది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చల్లో 177 మంది సభ్యులు పాల్గొన్నారని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా వెల్లడించారు. ఈ చర్చ 17 గంటల పాటు కొనసాగిందని, ఇందులో ఎన్నో విశేషాలు చర్చకు వచ్చాయని స్పీకర్ తెలిపారు.

NSD

## LS - INCOME TAX BILL

ఆదాయపు పన్ను బిల్లు- 2025 ను ఈరోజు లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆదాయపు పన్నుకు సంబంధించిన చట్టాన్ని ఏకీకృతం చేయడం , సవరించడం ఈ బిల్లు లక్ష్యం గా ఉంది . ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి బిల్లుపై మాట్లాడుతూ ... ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టంతో పోలిస్తే కొత్త చట్టంలో తక్కువ సెక్షన్లు, అధ్యాయాలు ఉన్నాయని, సామాన్య ప్రజలు సులభంగా అర్థం చేసుకునేలా దీనిని సరళీకరించా మని అన్నారు. తదుపరి పరిశీలన కోసం బిల్లును పార్లమెంటు సెలెక్ట్ కమిటీకి పంపాలని , తదుపరి సమావేశాల మొదటి రోజున కమిటీ ఒక నివేదికను సభకు సమర్పించాలని సీతారామన్ ప్రతిపాదించారు. బిల్లుపై కొంతమంది ప్రతిపక్ష ఎంపీలు లేవనెత్తిన అభ్యంతరాలను కూడా మంత్రి తిరస్కరించారు. 1961 ఆదాయపు పన్ను చట్టంలో 819 సెక్షన్లు ఉండగా, అవి ప్రతిపాదిత బిల్లులో 536 సెక్షన్లకు పరిమితమయ్యాయని సీతారామన్ వివరించారు.

NSD

## RS- PENSION

రాబోయే రోజుల్లో వివిధ జాతీయ పెన్షన్ పథకాలను ఒకే చత్రం కిందకు తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. రాజ్యసభలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, కార్మిక, ఉపాధి

మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ , ముఖ్యంగా అసంఘటిత రంగాల ప్రజలకు అనేక పెన్షన్ పథకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వీటిలో అటల్ పెన్షన్ యోజన , పిఎం శ్రామిక్ మంథన్ , పిఎం శ్రమ యోగి మంథన్ పథకాలు ఉన్నాయ న్నారు. లబ్దిదారుడు, ప్రభుత్వం సమాన వాటాతో ఈ పథకాల కింద ప్రస్తుతం దాదాపు 6 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారని మంత్రి చెప్పారు. ఈ పథకాలన్నీ లబ్ధిదారునికి 60 ఏళ్లు నిండిన తర్వాత నెలవారీగా మూడు నుండి ఐదు వేల పెన్షన్లను అందిస్తాయని ఆయన చెప్పారు. జాతీయ పెన్షన్ పథకాలన్నింటినీ సరళీకృతం చేయడం ద్వారా వాటిని ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని అన్నారు. ఉచిత ఆహార ధాన్యాల పథకంతో దాదాపు 80 కోట్ల మంది ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని మాండవీయ అన్నారు.

NSD

**WAQF:**

2024వక్ఫ్ (సవరణ) బిల్లు పై జాయింట్ కమిటీ నివేదికను ప్రతిపక్షాల నిరసనల మధ్య ఈరోజు పార్లమెంటు ఉభయ సభలలో ప్రవేశపెట్టారు. లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడిన తర్వాత తిరిగి ప్రారంభమైనప్పుడు , జాయింట్ కమిటీ చైర్మన్ జగదాంబికా పాల్ సభలో నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సమయంలో ప్రతిపక్ష సభ్యులు గందరగోళం సృష్టించారు. ఈ గందరగోళం మధ్య కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ... ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేసినట్లుగా, వారి అసమ్మతి సభా కార్యకలాపాల నివేదికలో జోడించడానికి స్పీకర్ ఓం బిర్లా అనుమతిస్తే బిజెపికి ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు. ఈ నివేదికకు నిరసనగా కాంగ్రెస్, డిఎంకె, సమాజ్‌వాదీ పార్టీ, టిఎంసి, ఇతరుల సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.

NSD

**ASHWINI VAISHNAW**

UPI, ఆధార్, డిజిలాకర్ వంటి డిజిటల్ ప్రజోపయోగ సాధన కార్యక్రమాల ద్వారా టెక్నాలజీని ప్రజాస్వామ్యీకరించడంలో భారతదేశం అగ్రగామిగా అవతరించిందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ విజయవంతమైన నమూనా అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించిందని, ఈ నమూనాను అనుసరించేలా చేసిందని సామాజిక మాధ్యమంలో వైష్ణవ్ తెలిపారు. పారిస్‌లో జరిగిన కృత్రిమ మేధా కార్యాచరణ శిఖరాగ్ర సదస్సులో కృత్రిమ మేధస్సు పట్ల మన దేశ సమగ్ర విధానాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టంగా వివరించా రన్నారు. మన దేశ వ్యూహాత్మక ప్రయోజనాలు , బలమైన IT పర్యావరణ వ్యవస్థ, విస్తారమైన ప్రతిభ, ఆవిష్కరణ సంస్కృతి మొదలైనవి , ప్రపంచ కృత్రిమ మేధా చిత్రపటంలో మన దే శాన్ని ప్రత్యేకంగా నిలిపాయని వైష్ణవ్ పేర్కొన్నారు.

NSD

**WORLD RADIO DAY**

ఈరోజు ప్రపంచ రేడియో దినోత్సవం జరుపుకుంటున్నారు. రేడియో ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి , రేడియో ద్వారా సమాచారాన్ని అందించడం ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13న ప్రపంచ రేడియో దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రపంచ రేడియో దినోత్సవం సందర్భంగా తన సందేశంలో , ప్రసార భారతి చైర్మన్ నవనీత్ కుమార్ సెహగల్ మాట్లాడుతూ , వార్తలు, సమాచార వ్యాప్తి ద్వారా , దేశం సాంస్కృతిక, ఆర్థిక అభివృద్ధిలో రేడియో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. కేంద్ర సమాచార, ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ , రేడియో సమాచారం, విద్య, వినోదానికి విశ్వసనీయ తకు మారుపేరుగా ఉందని అన్నారు. ప్రపంచ రేడియో దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో 2025 రేడియో మహోత్సవాన్ని సంజయ్ జాజు ప్రారంభించి మాట్లాడుతూ.... ఆకాశవాణి ప్రపంచంలోని అతిపెద్ద ప్రసార సంస్థలలో ఒకటి గా ఉందని, రేడియో ప్రసారాలు దేశ జనాభాలో 98 శాతం మందికి చేరుకుంటున్నాయని అన్నారు.

సంజయ్ జాజు బైట్

ప్రపంచ రేడియో దినోత్సవం సందర్భంగా ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ డాక్టర్ ప్ర గ్యా పాలివాల్ గౌర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలిపారు. దాదాపు తొమ్మిది దశాబ్దాలుగా సమాచారం , విద్య, వినోదంతో ఆకాశవాణి శ్రోతలను అలరిస్తోందని అన్నారు.

(BYTE)

NSD

**MICROSOFT:**

తెలంగాణలో సాంకేతిక దిగ్గజం మైక్రోసాఫ్ట్ సంస్థ కొత్త క్యాంపస్ ను హైదరాబాద్, గచ్చిబౌలిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ముఖ్యమంత్రి వెంట ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, తదితరులు ఉన్నారు. ఈ అత్యాధునిక భవనంలో 2 వేల 500 మంది అదనపు ఉద్యోగులు పని చేస్తారు. ఇప్పటికే గచ్చిబౌలిలోని US ప్రధాన కార్యాలయం వెలుపల మైక్రోసాఫ్ట్ కు అతిపెద్ద R&D హబ్ ఉంది. కాగా, మైక్రోసాఫ్ట్ – కొత్తగా మరో 4 వేల 800 మంది ఉద్యోగులను నియమించుకోవాలని యోచిస్తోంది. ఈ సందర్భంగా , తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 1.2 లక్షల మందికి కృత్రిమ మేధా శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ADVANTAGE TELANGANA అనే మొదటి కార్యక్రమం కింద, మైక్రోసాఫ్ట్ - 500 ప్రభుత్వ పాఠశాలలకు ఏఐ విద్యను పరిచయం చేయడానికి - ఏఐ ఫౌండేషన్స్ అకాడమీని ప్రారంభించి 50 వేల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చనుంది. ఈ కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... మైక్రోసాఫ్ట్ కొత్తగా ప్రారంభించిన క్యాంపస్ అలాగే అనేక ఏఐ సంబంధిత కార్యక్రమాలు - రాష్ట్రంలో సమగ్రాభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు.

MSM/PTC, HYD

## MAHAKUMBH - POLICE ACTION

ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్ సందర్భంగా పుకార్లు , ప్రజలకు తప్పుడు సమాచారం అందకుండా అరికట్టేందుకు, ఉత్తరప్రదేశ్ పోలీసులు కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు.

NSD

**SINGHAL::DIVYA DPP 13.02.2025**

**RS- PENSION**

The government is planning to bring various national pension schemes under one umbrella in the days to come. Replying to supplementaries in the Rajya Sabha, Labour and Employment Minister Dr Mansukh Mandaviya said there are several pension schemes available for the people especially those in the unorganised sectors. These schemes include Atal Pension Yojana, PM Shramik Manthan and PM Shram Yogi Manthan. The Minister said nearly 6 crore people are being benefited currently under these schemes with equal contribution from the beneficiary and the Government. He said all these schemes will provide three to Five thousand monthly pensions after the beneficiary attains 60 years of age. He further said the Government is contemplating to bring all the National Pension Schemes under one umbrella by simplifying them. He further said about 80 crore people are being benefited with the free food grains scheme.

**<><> Parliament Team 1310 hrs**

**INCOME-TAX BILL 2025 INTRODUCED IN LOK SABHA**

The Income-Tax Bill 2025 was introduced in the Lok Sabha on Thursday. The Bill aims at consolidating and amending the law relating to income tax. Finance Minister Nirmala Sitharaman introduced the Bill in the lower house. Speaking on the Bill, she said that the new legislation has fewer sections and chapters in comparison to the existing Income Tax Act, and it has been simplified for the easy comprehension of common people. Ms. Sitharaman proposed that the Bill should be sent to the select committee of Parliament for further scrutiny, and accordingly, the committee should submit a report on it on the first day of the next session. The Minister also rejected the objections raised by some Opposition MPs regarding the Bill. She clarified that the number of sections in the proposed Bill is 536, while there were 819 sections in the Income Tax Act of 1961. She added that the number of words in the proposed legislation is nearly half compared to the existing law.

**PM MODI MEETS U.S. DNI TULSI GABBARD**

Prime Minister Narendra Modi today reached Washington DC in the wee hours on a two-day visit to the United States of America. India's Ambassador to the US Vinay Mohan Kwatra and other officials welcomed Prime Minister Modi at the airport. Members of the Indian community braved the harsh winters and gathered outside Blair House to welcome Mr. Modi who is among the first few world leaders to visit the United States following the inauguration of the second term of US President Donald Trump. In a social media post after landing, Mr Modi said, he is looking forward to meeting US President Donald Trump and building upon the India-USA Comprehensive Global Strategic Partnership. He added that both nations will keep working closely for the benefit of their people and for a better future for our planet. The U.S. Director of National Intelligence, Ms. Tulsi Gabbard called on Prime Minister Narendra Modi today in Washington DC. Mr Modi fondly recalled his earlier interactions with Ms Gabbard

**RADIO DAY:**

Today is World Radio Day. Every year on 13th February, World Radio Day is observed to raise awareness among the people about the importance of radio and to encourage access to information through radio. In his message on World Radio Day, Chairman of Prasar Bharati Navneet Kumar Sehgal said, through dissemination of news and information, radio has an important role in cultural and economic development of the nation. (**BYTE : CHAIRMAN PB)** Conveying her greeting on World Radio Day, Director General of Akashvani Dr Pragya Paliwal Gaur said, since nearly nine decades Akashvani is reaching the listeners with information, education and entertainment.(**BYTE)** Information and Broadcasting Secretary Sanjay Jaju has said that radio is a trusted source of information, education and entertainment. Inaugurating the Radio Festival 2025 in New Delhi, on World Radio Day, Jaju said, Akashwani is among the largest broadcasting organizations in the world and reaches 98 per cent of the population. He said, the radio connects people and plays an important role in fostering connection across nations and communities. Jaju said Prime Minister Narendra Modi's monthly radio programme Mann Ki Baat has now become a transformative platform where voice of common people is heard. Director General of Akashvani Dr Pragya Paliwal Gaur also spoke

**VAISHNAW**

Information and Broadcasting Minister Ashwini Vaishnaw has said that

India has emerged as a pioneer in democratizing technology through Digital Public Infrastructure initiatives like UPI, Aadhaar, and DigiLocker. In a social media post, Mr. Vaishnaw said that this successful model has garnered significant international attention and adoption interest. He said, at the AI Action Summit in Paris, Mr. Modi articulated India's comprehensive approach to artificial intelligence. The Minister said the Prime Minister's vision centered on "AI for Good" and emphasized the critical need for collaborative global governance frameworks while ensuring universal AI access. Mr. Vaishnaw said India's strategic advantages, a robust IT ecosystem, a vast talent pool, and a culture of innovation, uniquely position India in the global AI landscape. He said that, in recognition of its growing leadership in AI governance, India will host the next AI Summit, further cementing its role in shaping the future of artificial intelligence globally.

**SINGHAL::DIVYA DP-I 13.02.2025**

**MAHAKUMBH - POLICE ACTION**

In an effort to protect people from rumors and misinformation during the Mahakumbh in Prayagraj, Uttar Pradesh Police is taking strict actions. Director General of Police Prashant Kumar said that action is being taken on the instructions of Uttar Pradesh Chief Minister Yogi Adityanath, by identifying such accounts on social media which are spreading fake news about Maha Kumbh.

**<><>ADARSH/ABHISHEK/MAIL/1335 HRS.**

**<u>MICROSOFT:</u>**

Tech Giant Microsoft opened its new campus at Gachibowli in Hyderabad. The new campus was inaugurated by Chief Minister Revanth Reddy along with State Minister for IT & Industries Sridhar Babu. This State-of-the-Art building will house 2,500 additional employees. Their is already Microsoft's largest R&D hub outside US Headquarters at Gachibowli and the inauguration of the new campus further consolidates Hyderabad's position as the leading global IT powerhouse. With the launch of the new building, Microsoft plans to hire another 4,800 employees. On the occasion, Microsoft announced another landmark initiative in partnership with the Government of Telangana to impart AI training to over 1.2 lakh persons in the State. Under the first program ADVANTA(I)GE TELANGANA, Microsoft is launching an AI Foundations Academy to introduce AI education to 500

government schools benefiting 50,000 students. Microsoft will establish and operate an AI Centre of Excellence in collaboration with the Government of Telangana and other stakeholders. Congratulating Microsoft on the occasion, the Chief Minister said Hyderabad and Microsoft have grown together, and added world looks at Hyderabad today as a technology powerhouse. He said with partners like Microsoft, the future is even brighter. Addressing the gathering, the IT Minister said the new campus and the several AI related initiatives launched by Microsoft reflects their commitment to sustainability, inclusivity, and innovation in the State.

**WAQF:**

The Joint Committee Report on the Waqf (Amendment) Bill 2024 was today tabled in both Houses of Parliament amid opposition protests. When the Lok Sabha resumed after adjournment at 2 PM, Chairman of the Joint Committee Jagdambika Pal tabled the report in the House. Opposition members created noisy scenes. Amid the din, the Union Home Minister said the BJP has no objection if Lok Sabha Speaker Om Birla allows the addition of dissent notes in the report, as demanded by the opposition members. Members from Congress, DMK, Samajwadi Party, TMC, and others staged a walkout from the House protesting against the report.